# కారు గుర్తుకే ఓటేయండి

- బీఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు
- ఇంటింటా పార్టీ మ్యానిఫెస్టోపై నాయకుల ప్రచారం
- పలువురు బీఆర్ఎస్‌లో చేరిక


దండేపల్లి : వెంకటాపూర్‌లో కారుగుర్తును మరువద్దని కోరుతున్న విజిత్‌రావు


మంచిర్యాల టౌన్ : హమాలీవాడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య

దండేపల్లి, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తును మరువద్దని బీఆర్ఎస్ యువ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్‌లో గురువారం మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మద్దతుగా ప్రచారం చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా విజిత్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివాకర్‌రావు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, స్థానిక దొంశెట్టి సుధాకర్, కిరణ్, బత్తిని సతీశ్, సత్తయ్య, తిరుపతి, కిషన్, నజీర్, మంత్రి దేవయ్య, రవి, పాల్గొన్నారు.

### వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

మంచిర్యాలటౌన్, నవంబర్ 2: బీఆర్ఎస్ మంచిర్యాల అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు తరపున గురువారం మంచిర్యాల పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య హమాలీవాడలో కౌన్సిలర్ శ్రీరాముల సుజాత, బీఆర్ఎస్ నాయకుడు శ్రీరాముల మల్లేశ్‌తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యేగా దివాకర్‌రావు ఉంటేనే మంచిర్యాల అభివృద్ధి చెందుతుందని, ఇప్పటికే కోట్లాది రూపాయలతో పట్టణంలో అభివృద్ధి పనులు చేశామని, రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తామని చైర్మన్ పేర్కొన్నారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే అది మురిగిపోయినట్లేనని అందరూ గుర్తుంచుకోవాలని, అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. రాంనగర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీచేశారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పాతమంచిర్యాలలో తొమ్మిదోవార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునీత ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే దివాకర్‌రావుకే ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి కిషన్, కార్కూరి చంద్రమౌళి, సంతోష్, రజక సంఘం అధ్యక్షుడు పారుపెల్లి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, తోకల చందు, రాకేశ్, సుమంత్‌కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి
**-లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య**

లక్షెట్టిపేట, నవంబర్ 2: బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నాయకులతో కలిసి బీఆర్ఎస్‌తో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, టీడీపీల హయాంలో లక్షెట్టిపేట ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేకపోయిందన్నారు.వ్యవసాయానికి నీళ్లు, కరెంటు, పెట్టుబడి లేక బీడు భూములుగా మారాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడంతో రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారని తెలిపారు. పారిశుధ్యం, పచ్చదనంలో మన లక్షెట్టిపేట ముందంజలో ఉన్నదని ప్రతి వార్డులో ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు రూ.200 పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ సర్కారు రూ.2016కు పెంచింది, ఆడ బిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి పథకంలో లక్ష రూపాయలు అందజేస్తున్నదన్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే పథకాలు రెట్టింపు అవుతాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మన ఎమ్మెల్యేగా దివాకర్‌రావును, కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాలని కోరారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన బూసరాజుల శ్రీనివాస్ గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్‌కు మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య నాయకుల సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, కో ఆప్షన్ సభ్యులు షాహెద్ అలీ, నూనె ప్రవీణ్, నాయకులు చుంచు తిరుపతి, గరిసె రవీందర్, షాబు, ముత్తె తిరుపతి, గుండ కృష్ణ మోహన్, వొజ్జల శ్రీనివాస్, పడాల కాంతయ్య, చాంద్, మెట్టు కల్యాణిరాజు, సురేశ్ నాయక్, ముత్తె తిరుపతి, శ్రీనివాస్ తదితరులు తదితరులున్నారు.

### ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

హాజీపూర్, నవంబర్ 2 : మండలంలోని పడ్తన్‌పల్లి, టీకన్నపల్లి, ముల్కల్ల గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం చేశారు. పడ్తన్‌పల్లిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్, టీకన్నపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్‌రావు, ముల్కల్ల గ్రామంలో సర్పంచ్ మంచాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం ఏర్పాటు కాక ముందు గ్రామాలు ఎలా ఉన్నాయి. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గ్రామాలు ఎలా ఉన్నాయనే విషయాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి, సంక్షేమపథకాలు అమలు కావాలంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దివాకర్‌రావును గెలిపించాలని కోరారు.

### కవ్వాల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం


జన్నారం : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్

జన్నారం, నవంబర్ 2 :మండలంలోని కవ్వాల్ గ్రామంలో గురువారం మండల కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, సీనియర్ నాయకుడు ఫజల్‌ఖాన్ ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే భూక్యా జాన్సన్‌నాయక్ ఆదేశాల మేరకు పార్టీకార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్వర్‌అలీఖాన్ మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యతతో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషిచేసి భారీ మెజార్టీతో గెల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏ రవిగౌడ్, సర్పంచ్ రాథోడ్ లక్ష్మీకలిరాం, భీమరాజ్, అంజత్‌బాయ్, పోడేటి మల్లేశ్, మెరుగు బాలాగౌడ్ గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


దండేపల్లి : విజిత్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న తాళ్ల పేట యువకులు


లక్షెట్టిపేట : శ్రీనివాస్‌కు పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య


లక్షెట్టిపేట : 11వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు


మంచిర్యాల టౌన్ : రాంనగర్‌లో ప్రచారం చేస్తున్న పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది లేకుండాచూడాలి

- అదనపు కలెక్టర్ మోతీలాల్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 2: వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023-24 వానకాలం వరి ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఫార్మర్స్ రిజిస్టర్ బుక్ మెయింటేన్ చేయాలని, వెంట వెంటనే తూకం వేసి మిల్లులకు ధాన్యం పంపించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి, లారీలను మళ్లీ కొనుగోలు కేంద్రాలకు పంపించాలని సూచించారు. తేమ, తప్ప తాలు పేరిట ధాన్యంలో కోతలు విధించవద్దన్నారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు నాణ్యత పరిశీలించి టోకెన్లు ఇచ్చిన తర్వాతనే కేంద్రాలకు వరిధాన్యం తీసుకెళ్లేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా మేనేజర్ గోపాల్, డీఆర్డీవో శేషాద్రి, ఎల్‌డీఎం తిరుపతి, డీసీవో శ్రీనివాస్ రెడ్డి, డీపీవో కల్పన, డీసీఎంఎస్ మేనేజర్ ప్రమోద్ కుమార్, ఏఈవోలు, సీఈవోలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు

హాజీపూర్, నవంబర్ 2 : మండలంలోని ముల్కల్ల, హాజీపూర్, పడ్తన్‌పల్లి, కర్ణమామిడి గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచిర్యాల రూరల్ సీఐ తోట సంజీవ్, ఎస్ఐ నరేశ్‌కుమార్ సూచించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

లక్షెట్టిపేట, నవంబర్2:మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలో గురువారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలపై గ్రామస్తులకు లక్షెట్టిపేట సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్, వివరించారు.

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

జన్నారం, నవంబర్ 2 : మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన తుంగూరి బాలాజీ(19)యువకుడు ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..బాలాజీ 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం సాయంత్రం ఇంట్లో దూలానికి ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి తుంగూరి రాఘవులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తడి, పొడి విధానంలో వరి సాగుపై అవగాహన

జన్నారం, నవంబర్ 2 : తడి, పొడి పద్ధతి ద్వారా తక్కువ నీటితో వరి పంటను సాగు చేయడంపై మంచిర్యాల ఏడీఏ బీ అనిత రైతులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలో కలమడుగు గ్రామంలోని రైతు వేదికలో కోర్ కార్బన్‌ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంగీత, విస్తీర్ణ అధికారులు ఏఈవో దివ్య, జిల్లా మేనేజర్ విజయ, రైతులు పాల్గొన్నారు.

## దండారి వేడుకలు షురూ..


వేడుకల్లో పాల్గొన్న ఆదివాసులు

దండేపల్లి, నవంబర్ 2 : దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం పద్మల్‌పురి కాకో ఆలయంలో దండారి వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. గుస్సాడీ నృత్యాలతో సందడి చేశారు. గోదావరి నదికి కాలినడకన చేరుకొని, స్నానాలు చేశారు. నది జలాలు, నైవేద్యాలతో ఆలయంలో పూజలు చేశారు.